# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 242 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | అక్టోబర్ | 10-10 -2024 | వెల : .రూ. 5.00





## నేడు నగరంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ట్రాఫిక్ ఆంక్షలు విధించిన నగర పోలీసులు

హైదరాబాద్,
నగరంలో సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించాని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు చేసింది. గురువారం -మిగతా 2 లో

## కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

- హర్యానా ఫలితాలపై వక్రభాష్యాలు
- హిందువులను విభజించాలని చూస్తోంది
- ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారు
- మండిపడ్డ ప్రధాని మోడీ



అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ముంబయి
సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ.. హిందువులను విభజించాలని చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై -మిగతా 2 లో



## కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం

- దానినే విస్మరించిన గత ప్రభుత్వం
- డీఎస్సీని అడ్డుకునేందుకు అనేక యత్నాలు
- ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో భట్టి

అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):హైదరాబాద్,
కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం జరిగిందని.. అయినా, గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై ఎలాంటి చర్య తీసుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. దశాబ్ద కాలం డీఎస్సీ గురించి ఆలోచన చేయలేదని ఆక్షేపించారు. పేదలకు నాణ్యమైన విద్య అందించా లనే తపనతోనే టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. ప్రతిపక్షం -మిగతా 2 లో



## 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణీ

- ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన కింద ఫోర్టిఫైడ్ రైస్
- లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధి
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,
పేదల కోసం కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం -మిగతా 2 లో



## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

- 21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు
- మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహణ

హైదరాబాద్,
తెలంగాణలో 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అక్టోబరు 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించ నున్నారు. ఆయాతేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగ నున్నాయి. అయితే మధ్యాహ్నం 12:30 నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. -మిగతా 2 లో



## సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

- వారిని తీర్చి దిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది
- సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి
- కొరివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే
- ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
- డీఎస్సీ నియాక పత్రాల అందచేతలో సీఎం రేవంత్

అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):హైదరాబాద్,
సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. -మిగతా 2 లో





## ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం

### ఏకసభ్య కమిషన్ ఏర్పాటుకు సీఎం ఆదేశం

హైదరాబాద్,
తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం సూచించారు. 24గంటల్లో -మిగతా 2 లో

## పండగ పండగా లేకుండా పోయింది

- యూపిలోనే అనుకుంటే..తెలంగాణలోనూ బుల్డోజర్లు
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ విమర్శలు

అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)::హైదరాబాద్,
రాష్ట్రంలో బతుకమ్మ బతుకమ్మ లాగా లేదు.. దసరా దసరా లాగా లేదు.. ఈ పండుగల వేళ బుల్డోజర్లతో భయానక వాతావరణం సృష్టించారని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు. ఇప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి పైసలు, ఆడబిడ్డలకు -మిగతా 2 లో





# సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

(మొదటి తరువాయి)

కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బ్జడెట్‌లో రూ. 25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొలువి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. నాలుగు కోట్లు జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అ÷-లథెట్లకు బంగారు పతకాలు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

(మొదటి తరువాయి)

విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ తీరును విమర్శిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నా రని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు. మహారాష్ట్రలో రూ. 7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. హరియాణా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారని మోదీ అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూనుకున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు భాజపా-మహాయుతి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఖండించారు. ప్రధాని రాజకీయ ప్రసంగాల కోసం ప్రభుత్వ కార్యక్రమాలను ఎందుకు ఉపయోగించుకుంటున్నారని ప్రశ్నించారు. ఇలాంటి ప్రసంగాల కోసం ప్రజల డబ్బును దుర్వినియోగం చేయకుండా భాజపా సొంత సొమ్ముతో వేదికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం

(మొదటి తరువాయి)

డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా అనుకున్న సమయానికి డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో భట్టి మాట్లాడారు. ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీల్లేక టీచర్లు ఇబ్బందులు పడ్డారు. మా ప్రభుత్వం రాగానే టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసింది. డీఎస్సీపై ప్రతిపక్షం చాలా కుటిల ప్రయత్నాలు చేసింది. అయినా.. డీఎస్సీ ప్రక్రియ ఆగలేదని అన్నారు. మరోవైపు, రాష్ట్రంలో 10వేల మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 11,062 పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కేవలం ఏడు నెలల్లోనే మెగా డీఎస్సీ ప్రక్రియను రేవంత్ సర్కార్ పూర్తి చేసింది. డీఎస్సీ పరీక్షలకు 2.46లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోకుండా మొత్తం ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసింది. మొత్తం 2,515 స్కూల్ అసిస్టెంట్లు, 685 భాషా పండితులు, 6277 ఎస్‌జీటీ, 145 పీఈటీ, 103 స్పెషల్ ఎడ్యుకేటర్ల పోస్టులు, 281 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను భర్తీ చేశారు. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 761మంది, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లా నుంచి 82మందినియామక పత్రాలు అందుకోనున్నారు. కోర్టు కేసులు, ఇతర సమస్యలతో 1056 పోస్టుల భర్తీ ప్రక్రియ పెండింగ్‌లో ఉందని వివరించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం

(మొదటి తరువాయి)

ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ అంశాలపై చర్చించిన క్యాబినెట్ సబ్ కమిటీ.. నాలుగోసారి సమావేశమై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సూచనల ఆధారంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణపై 60 రోజుల్లో వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# పండగ పండగా లేకుండా పోయింది

(మొదటి తరువాయి)

బతుకమ్మ చీరలు వచ్చేవి. ఈ సారి పండుగ పండుగ మాదిరిగా లేకుండా పోయింది. రాష్ట్రంలో పండుగ జరుపుకునే పరిస్థితి లేకుండా భయానక వాతావారణం సృష్టించారు. వరంగల్‌లో ఓ ఎమ్మార్వో బతుకమ్మ ఘాట్ చూసేందుకు వెళితే ఇళ్లు కూలగొట్టేందుకు వచ్చారనుకొని వాళ్లను స్థానికులు తరమికొట్టారు. అలా ఉంది రాష్ట్రంలో పరిస్థితి అని కేటీఆర్ తెలిపారు. యూపీలోనే బుల్డోజర్ సీఎం ఉన్నాడుకున్నాం. కానీ మన తెలంగాణలో కూడా ఇప్పుడు అలాంటి బుల్డోజర్ సంస్కృతిని తీసుకొచ్చారు.



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆఘాయిత్యాలను చూసి ప్రతి ఒక్కరూ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ పది నెలల వాళ్ల పాలనలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయి. డిసెంబర్ 9 సోనియా గాంధీ బర్త్ డే రోజునే 2 లక్షలు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ స్వయంగా హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ అమలు కాలేదని కేటీఆర్ గుర్తు చేశారు.

## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

మధ్యాహ్నం1.30 తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అక్టోబరు 14 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎగ్జామ్ కు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఫలితాలను జులై 7న విడుదల చేశారు. ఇందులో 31,382 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరికి అక్టోబరు 21 నుంచి మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్‌ను 150 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 3 గంటలు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు. మెయిన్ పరీక్షలో జనరల్ ఇంగ్లిష్ తప్ప మిగిలిన పేపర్లను అభ్యర్థులు ఎంచుకున్న భాషల్లో రాయాలి. గ్రూప్-1 మెయిన్స్ లో మొత్తం 06 పేపర్లు ఉంటాయి. వీటిని అభ్యర్థి ముందుగా ఎంచుకున్న మాధ్యమంలోనే రాయాల్సి ఉంటుంది. పేపర్‌లో కొంత భాగాన్ని ఇతర భాషలో రాయడానికి అభ్యర్థికి అనుమతి లేదు.

## నేడు నగరంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

(మొదటి తరువాయి)

సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నారు. బాణాసంచా కాల్పులు, లేజర్ షోలు ప్రత్యేక ఆకర్శణగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా గురువారం నాడు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో అమరవీరుల స్మారకస్థూపం నుంచి అప్పర్ ట్యాంక్ బండ్‌లోని బతుకమ్మ ఘాట్ వరకూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ఓ ప్రకటనలో వెల్లడించారు. గురువారం రోజు సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 11గంటల వరకూ ఆంక్షలు అమలులో ఉంటాయని చెప్పారు. ఈ ప్రాంతాల గుండా వెళ్లే ప్రయాణికులు ఇతర మార్గాలను చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆంక్షలు ఉన్న ప్రాంతాలు, దారి మళ్లింపు గురించి వెల్లడించారు. ఇక్బాల్ మినార్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను తెలుగు తల్లి వైపు మళ్లించనున్నారు. రాణిగంజ్ నుంచి ఖుబౌఖీ మార్గ్ వైపు వచ్చే వాహనదారులను నల్లగుట్ట క్రాస్ రోడ్ వద్ద మినిస్టర్ రోడ్ వైపునకు మళ్లిస్తారు. మినిస్టర్ రోడ్ నుంచి నెలకెస్ రోడ్ వైపు వచ్చే వారిని నల్లగుట్ట క్రాస్ రోడ్ వద్ద రాణిగంజ్ వైపు మళ్లిస్తారు. లిబర్టీ నుంచి ఎగువ ట్యాంక్ బండ్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను పాత అంబేద్కర్ విగ్రహం వద్ద ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు. సికింద్రాబాద్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను కర్బలా మైదాన్ వద్ద బైబిల్ హౌస్ వైపునకు మళ్లిస్తారు. ధోబీ ఘాట్ నుంచి చిల్డ్రన్స్ పార్క్/అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వారిని డీబీఆర్ మిల్స్ వద్ద కవాడిగూడ క్రాస్ రోడ్ వైపునకు పంపిస్తారు. డీబీఆర్ మిల్స్ నుంచి వచ్చే ప్రయాణికులను కవాడిగూడ క్రాస్ రోడ్ వద్ద జబ్బార్ కాంప్లెక్స్, సీజీవో టవర్స్ వైపు మళ్లించనున్నారు. సెయిలింగ్ క్లబ్ వైపు వెళ్లాలనుకునే సీజీవో టవర్స్ నుంచి వచ్చే వాహనదారులను కవాడిగూడ క్రాస్ రోడ్ వద్ద డీబీఆర్ మిల్స్, జబ్బార్ కాంప్లెక్స్ వైపు మళ్లిస్తారు. . దయచేసి గురువారం జరిగే వేడుకలకు వాహనదారులు, ప్రయాణికులు సహకరించాలని నగర ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణీ

(మొదటి తరువాయి)

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజనతో పాటు ఇతర సంక్షేమ పథకాల కింద ఇక నుంచి ఫోర్టిఫైడ్ బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించింది. గరీబ్ కల్యాణ్ యోజన పథకాన్ని 2028 డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే అప్పటి వరకూ పేదలకు ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తారు. కేంద్రం వందశాతం నిధులతో పోషకాహారం అందించేందుకు వీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర దేశ ప్రజలందరికీ పౌష్టికాహార హామీ ఇచ్చారు. ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనతోపాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించింది. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ. 4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి అంగీకరించింది. దేశంలో రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి పోషణ్ అనే పథకం అమల్లో ఉంది. సాధారణ బియ్యంలో పోషకాలను జోడిస్తే ఫోర్టి÷డ్ రైస్ అవుతుంది. పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు, సప్లిమెంట్లు కలపడాన్నే ఫార్టి÷డ్ రైస్‌గా చెప్పుకోవచ్చు. ఆహారాన్ని బలవర్థకం చేయడమే లక్ష్యం. బియ్యం, ఇతర ఆహార ధాన్యాలలో ఫార్టి÷డ్ రైస్ కెర్నెల్స్ కలిపి సరఫరా చేయడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారిస్తామని కేంద్రం ఇప్పటికే తెలిపింది. కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. బియ్యాన్ని పిండిగా మార్చి దానికి ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి విటమిన్లు, పోషకాలను కలిపి అనంతరం ఆ పిండిని కెర్నెల్స్‌గా మార్చేస్తారు. ఇలా తయారు చేసే పరిశ్రమలు దేశవ్యాప్తంగా పరిమితంగా ఉ?నాయి. ఆయా పరిశ్రమల నుంచి మిల్లర్లకు కేంద్రం ఈ ఫోర్టిఫైడ్ రైస్ కెర్నెల్స్ సరఫరా చేస్తుంది. ప్రతి క్వింటాలు బియ్యానికి 1 కిలో ఫార్టి÷డ్ రైస్ కెర్నెల్స్ కలిసేలా ఇప్పటికే ప్రత్యేక యంత్రాలు కూడా ఉన్నాయి. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ప్రజాపంపిణీ బియ్యం.. ఇలా దశలవారీగా అన్ని సంక్షేమ పథకాల ద్వారా బలవర్థక ఆహారం సరఫరా చేయాలని కేంద్రం పట్టుదలగా ఉంది. రాజస్థాన్, పంజాబ్ దేశ సరిహద్దు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి రూ. 4,406కోట్లు కేటాయించారు. 2,208 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాకిస్థాన్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో సరిహద్దు గ్రామాలకు కనెక్టివిటీ పెంచుతారు. హైవేతో అనుసంధానం చేయడం ద్వారా సరిహద్దు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం లక్ష్యంగా సభ్యత్వ నమోదు

– బిజెపి రాష్ట్ర నాయకులు వేముల నరేందర్ రావు



వనపర్తి అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) బిజెపి సభ్యత్వ నమోదుపై సమీక్షా సమావేశాన్ని బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో వనపర్తి అసెంబ్లీ సభ్యత్వ సమన్వయకర్త మున్నూరు రవీందర్ అధ్యక్షతన నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు, సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జి వేముల నరేంద్రరావు మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల నిర్మాణాత్మక బలం బిజెపి సొంతమని కార్యకర్తల కృషి కారణం చేత గుజరాత్, మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ గోవా రాష్ట్రాల మాదిరి హర్యానాలో కూడా బిజెపి పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించిందని తెలంగాణ రాష్ట్రంలో గత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి సాధించిన 77 లక్షల 45 వేల ఓట్లలో 75% మందిని బిజెపి సభ్యులుగా నమోదు చేయించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించి 2029 ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టబోతుందని భీమా వ్యక్తం చేశారు. బిజెపి సభ్యత్వ నమోదు సమన్వయకర్త మున్నూరు రవీందర్,జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు చురుగ్గా సాగుతుందని అసెంబ్లీ నియోజకవర్గానికి రాష్ట్ర పార్టీ నిర్దేశించిన 35వేల సభ్యత్వాలలో 15000 సభ్యత్వం పూర్తి అయిందని ఈనెల 15 వరకు లక్ష్యం పూర్తి చేయాలని 6 గ్యారంటీ ల పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీలో హామీల అమలులో పూర్తిగా విఫలం చెందిందని ఈ నెల 15 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసుకుని తదుపరి సంస్థ గత కమిటీల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమ కార్యాచరణ తీసుకోవాల్సిన అవసరం ఉందని తద్వారా రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా సభ్యత్వ కన్వీనర్ ఆర్.లోక్నాథ్ రెడ్డి ఓబిసి రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు జిల్లా ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి గౌని హేమారెడ్డి రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి పి.విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా కార్యదర్శి బోయల రామ్మోహన్ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జ్ పెద్దిరాజు మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కల్పన మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,రాజశేఖర్ గౌడ్,రవి నాయక్,ఎండీ.ఖాలీల్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూగూరు లక్ష్మీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్ మండల అధ్యక్షులు అజయ్ గౌడ్ బుచ్చిబాబు గౌడ్ కావాలి తిరుపతయ్య తిరుపతిరెడ్డి,విష్ణువర్ధన్ పట్టణ ప్రధాన కార్యదర్శులు సూగూరు రాము మామిళ్ళపల్లి రాయన్న నవీన్ చారి వాకిటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద పునరావాసం లో భాగంగా బాచారం ఫారెస్ట్ ను పరిశీలించిన గ్రామస్తులు



అమ్రాబాద్ అక్టోబర్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్) నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం నల్లమల్ల అడవులలోని టైగర్ రిజర్వ్ ఫాస్ట్ లో ఉన్నటువంటి ఐదు గ్రామాలను తరలించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది అందులో భాగంగానే జిల్లా ఫారెస్ట్ అధికారి రోహిత్ గోపిడి గ్రామ పునరావాస కమిటీ అధ్యక్షులు సాయిబాబు మాజీ సర్పంచ్ శత్రు నాయక్ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలంలోని వటవర్లపల్లి సార్లపల్లి కుడిచింతలబయలు కొల్లం పెంట పరహాబాద్ గ్రామాలను స్వచ్ఛందంగా తరలించడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అందులో భాగంగానే ఈరోజు వటవర్లపల్లి గ్రామానికి చెందిన 150 మంది రైతులను పెద్దకొత్తపల్లి మండలం బాచారం సరిదిలో గల అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన రైతులు ఈ ప్రాంతం మాకు నచ్చింది లావుని పట్టాలు కాకుండా పట్టా ల్యాండ్ మార్చి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటే స్వచ్ఛందంగా ముందుకు వెళ్లడానికి మేము సిద్ధంగా ఉన్నామని రైతులు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గురు ప్రసాద్. శిక్షణ ఆఫీసర్ ధర్మానాయక్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేష్ తేజ పరివిన బేగం పునరావాస కమిటీ సభ్యులు లక్ష్మణ్ రాజ్ చారగొండ బాలకృష్ణ కే తులసి నాయక్ మక్సుద్. కరీం జానకిరామ్ పత్యా నాయక్ జూలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## స్పందించిన అధికారులకు వందనం



నీలగిరి ఎఫెక్ట్


కాలుష్య కోరల్లో వనపర్తి

(నీలగిరి ఎక్స్‌ప్రెస్) న్యూస్ వనపర్తి జిల్లా: వనపర్తి పట్టణ కేంద్రంలో నెలల తరబడి పేరు కోరిపోయిన చెత్త ను ఉద్దేశించి,మంగళవారం నీలగిరి ఎక్స్ప్రెస్ దినపత్రికలో ప్రచురించబడిన వార్తకు స్పందించి వెంటనే పోలీస్ క్వార్టర్స్ బ్యాక్ సైడ్ చెత్తను తొలగించినందుకు మున్సిపాలిటీఅధికారులకు సిబ్బందికి, మరియు ముఖ్యంగా, నీలగిరి ఎక్స్ ప్రెస్ దినపత్రిక సామాజిక స్పృహతో, పదిమందికి ఉపయోగపడే విధంగా వార్తలు రాస్తున్నందుకు సంతోషిస్తున్నామని కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ అభినందనలు తెలిపారు.

## వెల్దండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం





వెల్దండ 9, అక్టోబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) వెల్దండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పగలు రాత్రి అనే తేడా లేకుండా వీధిదీపాలు వెలుగుతూనే ఉన్నాయి దీనివల్ల విద్యుత్ దుబారా అయ్యి ప్రజా ధనం ఆవిరి అవుతుంది అని గ్రామ కార్యదర్శి, గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి దీని పై దృష్టి సారించాలి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.

## చేగువేరా సమ సమాజ ఆశయ సాధనకు పోరాడుదాం


–సిపిఐ నాయకులు




వనపర్తి అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ప్రపంచ విప్లవయోధుడు చేగువేరా కలగన్న ధనిక పేదలేని లేని సమ సమాజ ఆశయ సాధన కోసం పోరాడాలని సిపిఐ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. చేగువేరా 57వ వర్ధంతిని బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాని కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు యత్తం మహేష్ మాట్లాడారు. అర్జెంటీనాలో పుట్టి డాక్టర్ విద్య చదివి సమాజానికి వైద్యం చేయాలని భావించిన మహాయోధుడు చేగువేరా అన్నారు. క్యూబా పోరాటంలో స్వాతంత్రం సాధించారన్నారు. క్యూబాప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తూ భారత దేశంలో పర్యటించారన్నారు. ఆయన గెరిల్లా పోరాటాలు ప్రపంచ ప్రసిద్ధి చందాయన్నారు. అర్జెంటీనాలో పుట్టిన చేగువేరా ఆయన సమన్నత ఆశయాల కోసం జరిపిన పోరాటంలో ప్రపంచ విప్లవ యోధుడుగా మారారన్నారు. సిపిఐ జిల్లా నాయకులు పి కళావతమ్మ, రమేష్, గోపాలకృష్ణ, పృథ్వినాదం, విష్ణు, చందు, జయమ్మ, శిరీష, లక్ష్మీనారాయణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించు కుందాము





-జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి అక్టోబర్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించడానికి ప్రతి ఏటా బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు చెందిన మహిళా సిబ్బంది తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి తీసుకొచ్చారు. తీరొక్క పువ్వులతో, పసుపు కుంకుమలతో అలంకరించిన బతుకమ్మలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్ (స్థానిక సంస్థలు), నగేష్ (రెవెన్యూ) లతో కలిసి బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఆటపాటలతో ఐ .డి. ఓ.సి ప్రాంగణం పలకరించే విధంగా ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగ రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. మానవాళిని ప్రకృతికి దగ్గర చేసే కార్యక్రమం బతుకమ్మ పండుగని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు గుర్తింపుగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాలు మనంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చక్కటి బతుకమ్మలను తయారు చేసిన వారికి బహుమతి ప్రదానం చేశారు. బతుకమ్మ సంబరాలను వచ్చే సంవత్సరం మరిత ఘనంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలకు బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంబురాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ పీడీ ఉమాదేవి, డిఎస్సీడిఓ సుషిత, జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ, ఇతర జిల్లా శాఖల అధికారులు, మెప్మా సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది. ఇతర మహిళా ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తిరుమలలోని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ ఛైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి వాసవి మాత దేవాలయానికి ప్రముఖుల తాకిడి







**కల్వకుర్తి 9, అక్టోబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో ఏడవ రోజు అమ్మవారు సరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంలో ప్రత్యేకంగా సామూహిక వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వడి బియ్యం పోయారు. అదే విధంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయానికి ప్రముఖుల తాకిడితో కిటకిటలాడింది.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ,వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఆనంద్ కుమార్,ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారిని ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాదం వితరణ మరియు భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు.దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎడ్మా సత్యం, వెంకటేశ్వర స్వామి దేవస్థానం కల్వకుర్తి చైర్మన్ కల్వ మనోహర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారి పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్ మరియు ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, అవోప మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రకు చెందిన అంతర్ రాష్ట్ర ముఠాలను పట్టుకున్న పోలీసులు







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సీసీఎస్ మాదాపూర్ మరియు బాలానగర్ పోలీసుల సమన్వయంతో మహారాష్ట్రకు చెందిన రెండు పేరుమోసిన అంతర్ రాష్ట్ర ముఠాలను పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడేవి. ముఠాలో మొత్తం 6 మంది సభ్యులు ఉండగా, ముగ్గురు నిందితులు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్తా వద్ద పట్టుబడ్డారు. మిగిలిన ముగ్గురు నిందితులు రైల్వే స్టేషన్, గుండ్లపోచంపల్లి, పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీ మరియు పెట్రోలింగ్ సమయంలో పట్టుబడ్డారు. విచారణలో నిందితులు స్వచ్ఛందంగా ఈ నేరాలు చేసినట్లు అంగీకరించారు. అన్ని చట్టపరమైన లాంఛనాలు పూర్తయిన తర్వాత వారిని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**కడ్తాల్, అక్టోబర్ 9:**
కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండకు చెందిన ఇస్లావత్ బిచ్చి అనారోగ్యంతో బుధవారం ఉదయం 6 గంటలకు మరణించారు. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే అక్కడికి చేరుకొని, బిచ్చి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా, మండలంలోని రావిచెడు గ్రామానికి చెందిన కళావతి కుటుంబాన్ని కూడా పరామర్శించి, వారికి మరో 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్, డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఉపసర్పంచ్ శారదా, రైతు సమితి సభ్యులు నరసింహ, డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యులు భీమన్ లక్ష్మణ్, నాయకులు లక్ష్మణ్, శ్రీను, రాజు, బిచ్చయ్య, టిక్ లాల్, కిషన్, చందర్, కోటయ్య, పాండు, రవి, గోపి, శంకర్, జె డిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, నర్సింగ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్

# దైవచింతనను అలవర్చుకోవాలి

**- గుర్రం కేశవులు**



**హైదరాబాద్ అక్టోబర్,9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కరుణశ్రీ కేశవులు దంపతులు కోరారు. హైదరాబాద్‌లోని కర్మన్ గట్టు పద్మా నగర్ కాలనీలో శ్రీ దుర్గా భవాని దేవాలయాన్ని బుధవారం ఉదయం సందర్శించారు. దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దైవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదపడతాయని కేశవులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో కండె గోపాల్, బిక్కుమాండ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన జ్యోతితో మనలోని అజ్ఞానాన్ని తొలగించే దైవం సరస్వతి అమ్మవారు

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్ -2, చెరుకు పల్లి కాలనీ, గణేష్ నగర్ లలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని అమ్మవారికి మహా హారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, జ్ఞానం ద్వారా మనలోని అజ్ఞానాన్ని పోగొట్టి సరైన మార్గాన్ని చూపే దైవం సరస్వతి అమ్మవారు అని ఆయన అన్నారు.

**పద్మా నగర్ ఫేజ్ -2 లో...**
పద్మా నగర్ ఫేజ్ -2 లో రింగ్ రోడ్డు లో ఏర్పాటుచేసిన అమ్మవారి నవరాత్రి మండపం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ఆంజనేయులు, భాస్కర్, వీరేశ్, గణేష్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**చెరుకుపల్లి కాలనీలో...**
చెరుకుపల్లి కాలనీలో ఏర్పాటుచేసిన అమ్మవారి నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి నవరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, రమేష్ యాదవ్, మీసాల రాములు, పృథ్వీ కిరణ్, శ్రీనివాస్, సూరిబాబు, లక్ష్మణ్, రాందాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి తదితరులు పాల్గొన్నారు.





కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, గంప శ్రీనివాస్ గుప్తా, శాలువ పూలమాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర శాసమండలి చీఫ్ విప్ గా పట్నం మహేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర శాసమండలి చీఫ్ విప్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధమ్మని శ్రావణ్ కుమార్, డాక్టర్ అవిజే జేమ్స్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి వి రెడ్డీస్ స్పెషాలిటీ డెంటల్ కేర్ ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 09 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలో డాక్టర్ బి వి రెడ్డీస్ స్పెషాలిటీ డెంటల్ కేర్ ప్రారంభోత్సవంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రచ్చ చక్రధర్, ప్రసాద్, మురళీకృష్ణ, జగదీష్ తదితర బిజెపి నాయకులు కూడా పాల్గొన్నారు